

ప్రమాదాల నివారణే లక్ష్యం

- ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్‌తో డ్రైవింగ్‌లో నైపుణ్యత
- వాహన్ సర్వర్‌లోకి వాహనాల డేటా
- సమస్యల పరిష్కారానికి హెల్ప్ డెస్క్ - ప్రజాశక్తితో డిటిసి శాంత కుమారి



ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

జిల్లాలో వాహనాల ప్రమాదాలను నివారించడమే తమ లక్ష్యమని కర్నూలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి అన్నారు. కార్యాలయ కేంద్రంగా ఏర్పాటుచేసిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ సిస్టం అమలుతో డ్రైవింగ్‌లో నైపుణ్యత పెరుగుతుందన్నారు. వాహన్ సర్వర్‌లోకి వాహనాల డేటా పొందు పరుస్తున్నామని తెలిపారు. ప్రజాశక్తితో ఆమె ముఖాముఖిగా మాట్లాడారు..

ఆటోమేటెడ్ డ్రైవింగ్ సిస్టం అమలు ఎలా సాగుతోంది?

డిటిసి : ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ సిస్టంను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించారు. డ్రైవింగ్‌లో కచ్చితమైన నైపుణ్యాన్ని ప్రదర్శించే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్‌ను మంజూరు చేసే కచ్చితత్వమైన విధానం ఇది. డ్రైవింగ్ లో నైపుణ్యం కలిగి ఉంటేనే ఈ విధానంలో డ్రైవింగ్ టెస్ట్ పాస్ అవుతాడు. ఇందులో ఆరు రకాల సిస్టమ్స్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లుఉంటాయి. వానదారుడు డ్రైవింగ్ చేసేటప్పుడు ట్రాక్‌లో ఏర్పాటుచేసిన వివిధ రకాల సెన్సార్లు, కెమెరాలు వాహనదారుడి డ్రైవింగ్ విధానాన్ని పరిశీలించి ఆటోమేటెడ్‌గా ఫలితాన్ని అందిస్తాయి. ఇందులో వాహనదారులు క్రాస్ సిస్టం, రివర్స్ సిస్టం, 8 సిస్టం, డోకా సిస్టం, కియోస్క్ డివైస్ సిస్టంలు వాహనదారున్ని డ్రైవింగ్‌ను రీడ్ చేస్తుంటాయి. ఈ విధానంలో ఎలాంటి మానవ ప్రమేయం ఉండదు. తద్వారా ఎలాంటి పొరపాట్లకు, తారతమ్యాలకు అవకాశం ఉండదు. డ్రైవింగ్‌లో ఎలాంటి పొరపాటు చేసినా వెంటనే డ్రైవింగ్ పరీక్షలో ఆటోమేటిక్‌గా ఫెయిల్ చేస్తుంది.

డ్రైవింగ్ టెస్ట్ కోసం వచ్చే వారిలో ఉత్తీర్ణత శాతం ఎలా ఉంటుంది?

డిటిసి : డ్రైవింగ్ టెస్టింగ్ లో పాల్గొనేందుకు వచ్చిన వాహనదారు ఉత్తీర్ణత శాతం మొదట్లో తక్కువగానే ఉండేది. ప్రస్తుతం అది పెరిగింది. రోజుకు ద్విచక్ర వాహనాలు 21, లైట్ వెయిట్ మోటార్ వెహికల్స్ 17, హెవీ వెహికల్స్ మూడు సరే సరేనా రోజుకు హాజరవుతున్నారు. కాగా ఇందులో ఉత్తీర్ణతా శాతం సంబంధించి టూ వీలర్స్ డెబ్బై నుంచి 80 శాతం, లైట్ వెయిట్ మోటార్ వెహికల్స్ 40 శాతం కాగా హెవీ వెహికల్స్ ఉత్తీర్ణత శాతం అత్యంత తక్కువగా ఉంటోంది. ఎక్కువ మంది ఫెయిల్ అవుతున్నారు. హెవీ వెహికల్స్ డ్రైవింగ్ టెస్టింగ్ విషయంలో ట్రాక్ వెడల్పును పెంచాలని పలువురు నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. ఇది అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విధానం కాబట్టి ఈ విషయంలో ఎలాంటి మార్పులు చేసే అవకాశం లేదు.

ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ సిస్టంపై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

డిటిసి : వాహనదారులకు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సిస్టంపై ప్రధానంగా డ్రైవింగ్ స్కూల్‌లలో యాజమాన్యాల వద్దకు వచ్చే వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించాం. అంత కాకుండా ట్రాక్ దగ్గరికి టెస్ట్ కోసం వచ్చినప్పుడు తమ శాఖ సిబ్బంది సైతం వివరిస్తున్నారు.

ప్రమాదాలు నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

డిటిసి : ప్రమాదాలను నివారించేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నాం. ప్రమాదాలు నివారించాలంటే ప్రజలు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలి. సాధారణంగా 70 శాతం మేజర్ ప్రమాదాలు హైవేలపై చోటు చేసుకుంటున్నాయి. దీనికి కారణం అతివేగమే. ప్రయాణించేటప్పుడు ప్రతి వాహనదారుడు తగిన జాగ్రత్తలను రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలి. సాధారణంగా హైవేలపై భారీ వాహనాలకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. భారతదేశ వ్యవసాయ ఆధారిత దేశం కాబట్టి హైవేలపై టూవీలర్లు, త్రీ వీలర్లు, ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, పశువులు సైతం ప్రయాణిస్తున్నాయి. రోజురోజుకు రోడ్లపై వాహనాల సంఖ్య అధికంగా పెరుగుతుంది. పైగా వాహనదారులు అతివేగంగా వాహనాలను నడపడం, రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తున్నాయి.

వాహనాల డేటా ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ ఎప్పటికి పూర్తవుతుంది. దాని వల్ల ఉపయోగం ఏంటి?

డిటిసి : గతంలో ఉన్న ఈ ప్రగతి సర్వర్‌లో నిర్వహిస్తున్న వాహనాల డేటాను ప్రస్తుతం రవాణా శాఖ వాహన్ సర్వర్లోకి మైగ్రేట్ చేస్తోంది. ఈ ప్రక్రియ దాదాపు పూర్తికావస్తోంది. దీనివల్ల వాహనదారుల వాహనాల పూర్తి వివరాలను దేశంలో ఎక్కడైనా యాక్సెస్ లభిస్తుంది. ప్రస్తుతం ఇది రాష్ట్రాల వరకే పరిమితమై ఉంది. ఒక వాహనం వేరొక రాష్ట్రంలోకి ప్రవేశిస్తే ఆ రాష్ట్రంలో ఆ వాహనం యొక్క వివరాలు ఆన్‌లైన్‌లో కనిపించడం లేదు. తద్వారా నేరానికి పాల్పడిన వాహనాలను ట్రాకింగ్ చేయడం కష్ట సాధ్యమవుతుంది. వాహనాల భద్రత లక్ష్యం దెబ్బతింటుంది. నూతన విధానం అమలయితే ఇలాంటి సమస్యలను సులభంగా అధిగమించ వచ్చు. ఏదైనా కొత్త విధానం అమలయ్యేటప్పుడు కొన్ని సాధారణంగా సమస్యలు తలెత్తుతుంటాయి. వాటిని అధిగమించడానికి కూడా హెల్ప్ డెస్క్‌ను కార్యాలయంలో ఏర్పాటు చేశాం. రోజువారి సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తూ వస్తున్నాం.



చలి పంజా..



వణికిస్తున్న శీతల గాలులు


జిల్లాలో 12 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

ఫ్లూ, జ్వరాలతో ప్రజలు సతమతం

జిల్లా ప్రజలను చలి వణికిస్తోంది. రోజంతా శీతల గాలులు వీస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకు పడిపోయాయి. చలి, శీతల గాలులతో ప్రజలు ఫ్లూ, జ్వరాలతో సతమతం అవుతున్నారు. చలికాలంలో జాగ్రత్తలు తప్పవని వైద్యులు సూచిస్తున్నారు...

ఆదివారం అత్యల్ప ఉష్ణోగ్రతలు..

పట్టణం	డిగ్రీలు	పట్టణం	డిగ్రీలు
కర్నూలు	12	పత్తికొండ	15
నంద్యాల	14	పాణ్యం	14
ఆత్మకూరు	13	ఆళ్లగడ్డ	14
కోడుమూరు	13	డోన్	15
ఎమ్మిగనూరు	13	బనగానపల్లె	15
ఆదోని	14	నందికొట్కూరు	13
ఆలూరు	15	మంత్రాలయం	14



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో మొన్నటి వరకు ఆలస్యం అయ్యిందనుకున్న శీతాకాలం ఎట్టకేలకు వచ్చేసింది. వచ్చీరాగానే శీతల గాలులు వీస్తున్నాయి. సాయంత్రం కూడా కాకముందే వాతావరణం చల్లగా మారిపోతోంది. రాత్రి గడిచేకొద్దీ మరింత చల్లగా మారి జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సమయంలో బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. వెచ్చదనం కోసం తపించి పోతున్నారు. జిల్లాలో చలిపులి భయపెడుతోంది. మొన్నటి వరకు కార్తీకమాసం ప్రారంభమైనా ఇంకా చలి ప్రారంభం కాలేదని అందరూ అనుకున్నారు. ప్రస్తుతం చలితో పాటు శీతల గాలులు వీస్తున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. కర్నూలు, కోడుమూరు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, నంద్యాల, ఆత్మకూరు, బనగానపల్లె ఇలా అన్ని చోట్లా శీతలగాలులు వీస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలకు పడిపోయాయి. ఆదివారం తెల్లవారు జామున కర్నూలు నగరంలో అత్యల్పంగా 12 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆత్మకూరు, కోడుమూరు, ఎమ్మిగనూరులో 13 డిగ్రీలు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వ్యవసాయ భూములుండే గ్రామీణ ప్రాంతాల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో చలి కారణంగా ప్రజలు జలుబు, దగ్గు, బారిన పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది శ్వాసనాళాలు మూసుకు పోయి ఉపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అదే సమయంలో ఒక రకమైన ఇన్ఫ్లూయెంజా వైరస్ కూడా ఈ సీజన్లో వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శీతల గాలుల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

ఆసుపత్రులకు పెరిగిన రోగులు

చలి తీవ్రత పెరగడంతో అసుపత్రులకు రోగులకు సంఖ్య పెరుగుతోంది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఊపిరితిత్తుల విభాగానికి గతంలో ప్రతి బుధ, శని వారాల్లో ఓపీ ఉండేది. ప్రస్తుతం ప్రతి రోజూ 50 మందికి పైగా రోగులు వస్తుండగా, గత కొన్ని రోజుల నుంచి రోగుల సంఖ్య రోజూ 80 దాటుతోంది. అలాగే ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లలో జనరల్ ఫిజీషియన్లు, కార్డియాలజిస్టులు, పల్మనాలజిస్టుల వద్ద కూడా రోగుల సంఖ్య 30 శాతం పెరిగినట్లు వైద్యులు చెబుతున్నారు.

దీర్ఘకాలిక రోగులూ జాగ్రత్త

శీతాకాలంలో శీతల గాలులు విస్తున్న వేళ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు బాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మధుమేహం, బీపీ, చైరాబర్, ఆస్తమా, సిఓపిడితో బాధపడేవారు దగ్గు, జలుబు, ఆయాస వస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యులను కలిసి వారి పరిస్థితిని వివరించి చికిత్స తీసుకోవాలని అంటున్నారు. వీరు చలి కాలంలో ఉదయం వేళ మంచుకురుసే సమయంలో వాకింగ్, జాగింగ్‌కు వెళ్లకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు.

మహనీయుడు పొట్టి శ్రీరాములు

- జిల్లా వ్యాప్తంగా అమరజీవి వర్ధంతి
- నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పీ, తదితరులు

ప్రజాశక్తి-విలేకరులు

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు..

కర్నూలు కలెక్టరేట్ : కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి, దేశానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో సబర్మతి ఆశ్రమంలో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన దేశ భక్తుడన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బిసి సంక్షేమ అధికారిణి వెంకట లక్ష్మమ్మ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కలెక్టర్ కార్యాలయం ఏవో విజయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు క్రైమ్ : ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని, వారి ఆశయాలను, సేవలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లో పునరంకితం అవుదామని కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్ : పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి, ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం నగరపాలక కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అదేవిధంగా పొట్టిశ్రీరాములు చిల్డ్రన్స్ పార్కులో పొట్టి శ్రీరాములు విగ్రహానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం నాడు పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ దీక్ష వల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, అకౌంట్స్ ఆఫీసర్ చండి ప్రసాద్, డిఈఈ గంగాధర్, సిబ్బంది సుబ్బన్న, రవి, మోహన్, శేషాద్రి, రాజు, శంకర్, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళ్లులర్పిస్తున్న కలెక్టర్ రజింత్ బాషా



నివాళ్లులర్పిస్తున్న అడిషినల్ ఎస్‌పి అడ్మిన్ హుస్సేన్ పీరా



నివాళ్లులర్పిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు తదితరులు

క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఊట్ల రమేష్ బాబు అన్నారు. ఆదివారం ఉదయం కొండారెడ్డి బురుజు సమీపంలో ఉన్న కేఎంసీ పార్క్ కాంప్లెక్స్‌లో తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో క్రీడలు సాధన చేస్తే ఆత్మ రక్షణతో పాటు ఆరోగ్యం, ఆత్మ స్థైర్యం లభిస్తాయని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి చదువుతోపాటు క్రీడల్లో సాధన చేయించాలన్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మాస్టర్ టీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం

- మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్


ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

తెలుగు మాట్లాడే వారంతా ఒకటిగా ఉండాలని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కొనియాడారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక పూల బజార్ నందు ఉన్న ఆయన విగ్రహానికి టీజీ వెంకటేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిజి వెంకటేష్ మాట్లాడుతూ తెలుగువారి కోసం ఆత్మ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములుకు లభించాల్సినంత గౌరవం లభించలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని, గౌరవించే విధంగా ఈ రోజును ఆత్మార్పణ దినోత్సవంగా జరపాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, ఇల్లూరు లక్ష్మయ్య, మహేష్ శేషగిరి శెట్టి, విఠల్ శెట్టి, వాయుగండ్ల సుబ్బారావు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో : కర్నూలు కార్పొరేషన్ : విద్యుత్ భవన్‌లోని పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయంలో ఆదివారం విద్యుత్ ఎస్ఈ ఎం.ఉమాపతి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జె చిన్న రాఘవులు, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.ఓబులేష్, విద్యుత్ ఉద్యోగులు పొట్టిశ్రీరాములు ఘనంగా నివాళులర్పించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థలో: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ లైబ్రేరియన్ వి.పెద్దక్క పొట్టిశ్రీరాములు సేవలను కొనియాడారు. అసిస్టెంట్ లైబ్రేరియన్ వజ్రాల గోవిందరెడ్డి, లైబ్రేరియన్ పద్మావతమ్మ, రికార్డుఅసిస్టెంట్ ఈశ్వరమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో : కర్నూలు అగ్రికల్చర్ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ప్రాణ త్యాగలుచేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అలాంటి గొప్ప వ్యక్తికి ప్రతి ఒక్కరు ఘన నివాళి చెల్లించాలని జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి అధికారులు సిబ్బంది తో కలిసి సిఇఒ నివాళులు అర్పించారు. ఏఓ జితేంద్ర, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీకాములు చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న సిఇఒ నాసర రెడ్డి , ఎఒ, సిబ్బంది

పారిశ్రామిక వాడలో స్థానికులకు ఉపాధి చూపాలి

- రైతులకు రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్
- ఓర్వకల్లు మండల మహాసభ ప్రారంభం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్ పారిశ్రామిక వాడలో స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌసే దేశాయ్ డిమాండ్ చేశారు. ఎపిఐఐసిలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి రూ.20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఆదివారం ఓర్వకల్లు ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల 3 వ మహాసభ నిర్వహించారు. మండల కమిటీ సభ్యులు జి శ్రీధర్, బి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ మండల కార్యదర్శి బి.నాగన్న హాజరయ్యారు. ముందుగా సిపిఎం జెండాను సీనియర్ నాయకులు బి.వెంకటేశ్వర్లు ఎగురవేశారు. డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలన రాజ్యాంగ విరుద్ధంగా ఉందని విమర్శించారు. రైతులు, కార్మికులు, ప్రజలపైన విపరీతమైన భారాలు మోపుతూ ప్రజల నడ్డి విడుస్తున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక వాడలో పరిశ్రమల్లో 75శాతం ఉపాధి అవకాశాలను స్థానిక యువతకే కల్పించాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలపై పెంచిన విద్యుత్ చార్జీల బారాలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. జి రామకృష్ణ మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో పరిశ్రమల పేరుతో భూములు తీసుకొని రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పరిశ్రమల్లో భూములు కోల్పోయిన వారి పిల్లలకు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా బీహార్, యుపి ఝార్ఖండ్, బెంగాల్ రాష్ట్రాల్లోని కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. ఇక్కడే పుట్టిపెరిగి భూములు పోగొట్టుకున్న స్థానికులకు మాత్రం ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. బి నాగన్న గత మూడేళ్ల ఉద్యమాలు, కార్యక్రమాల పైన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. మండల కమిటీ సభ్యులు మధుసూదన్,చాంద్‌బాష, సుధాకర్, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఓర్వకల్లు మహాసభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి

'నమో అదాని-కరెంటు కహాని' పుస్తకావిష్కరణ

పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలుకార్మిక కర్షక భవన్ ఆదివారం ప్రజాశక్తి బుక్ హౌస్ ఆధ్వర్యంలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ నరసింహ అధ్యక్షతన నిర్వహించిన 'నమో అదాని - కరెంటు కహాని ' పుస్తకావిష్కరణసభలో పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, సాహితీ స్రవంతి రాష్ట్ర సహాయ కార్యదర్శి జంధ్యాల రఘు బాబు, ఐలు రాష్ట్ర నాయకులు వెంకటస్వామి, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ దేశంలో బడా పారిశ్రామికవేత్త అయిన గౌతమ్ అదాని ప్రభుత్వ సంపదను కొల్లగొట్టడం కోసం ప్రభుత్వంలో ఉన్న వారికి ముడుపుల అప్పజెప్పి వేలకోట్ల కాంట్రాక్టులు తీసుకుంటున్నారని అన్నారు. సోలార్ విద్యుత్తు కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వాలకు రూ.2029 కోట్ల ముడుపులు చెల్లించారని దీనిపై అమెరికాలో అదానిపై కేసు నమోదయిందన్నారు. ఆదానీ సోలార్ విద్యుత్‌ను అత్యధిక రేటుకు కొనుగోలు చేయడానికి మాజీ సిఎం జగన్ మోహన్‌రెడ్డికి రూ.1750 కోట్లు ముడుపులు చెల్లించారన్న ఆరోపణలు నమోదయ్యాయన్నారు. దీనివల్ల లక్షల కోట్ల విద్యుత్ భారాలు ప్రజలపై మోపే అవకాశం ఉందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ విచారణ జరిపించి కాంట్రాక్టులను రద్దు చేయాల్సిందిపోయి మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. దీనికి ప్రధాన కారణం అదాని వెనకాల ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కాపాడటం కోసమేనన్నారు. అదాని వ్యవహారంపై పార్లమెంట్లో చర్చ కోసం ప్రతిపక్షాలు పట్టుబడుతున్నా మోడీ చలించడం లేదని అన్నారు. ప్రభుత్వ సంపదను కార్పొరేట్ సంస్థలు ఎలా కొల్లగొడుతున్నాయో అదాని చరిత్ర తెలుసుకుంటే అర్థమవుతుందని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, వ్యకాసం ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ,మెడికల్ రెప్ యూనియన్ నాయకులు ప్రసాద్ శర్మ, ప్రజాశక్తి డెస్క్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య, స్టాఫ్‌రిపోర్టర్ వినయ్‌కుమార్, జన విజ్ఞాన వేదిక నాయకులు బడేసాహెబ్, సుధీర్ కుమార్, నాయకులు ధనుంజయ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గురుశేఖర్, రచయితలు ప్రమోద్ చక్రవర్తి, మహేష్, మధు, ఎల్లా గౌడ్, మునిస్వామి, యూసఫ్ ఖాన్, ప్రమోద్, హుస్సేన్‌బాష, జగదీష్‌గౌడ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'నమోఆదాని -కరెంటు కహాని' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



వర్చువల్ క్లాస్‌రూం కోసం భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, కమిషనర్, డిఇఒ

వర్చువల్ క్లాస్ రూం భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నగరంలోని సంకల్ బాగ్ లో ఉన్న మున్సిపల్ బిల్డింగ్‌లో వర్చువల్ క్లాస్ రూమ్ ఏర్పాటును జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పరిశీలించారు. ఆదివారం డిఇఒశామ్యూల్ పాల్, మున్సిపల్‌కమిషనర్ రవీంద్రబాబుతో కలసి కలెక్టర్ వర్చువల్ క్లాస్ రూం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ లోని డిఇఒ కార్యాలయంలో పదవతరగతి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వర్చువల్ క్లాస్ రూం చిన్నదిగా ఉండడంతో విశాలమైన భవనంలో ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో నగరం లోని సంకల్ బాగ్‌లో ఉన్న మున్సిపల్ భవనాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్కరికీ వర్చువల్ తరగతులు నిర్వహించేందుకు స్టూడియో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ప్రయోగాత్మకంగా పదవతరగతి విద్యార్థులకు వర్చువల్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్ కల్పించి, విద్యార్థులకు పాఠాలు బోధిస్తామన్నారు. మున్సిపల్ భవనాన్ని పరిశీలించిన అనంతరం, ఇంకా మెరుగైన వసతులు కలిగిన భవనం కార్పొరేషన్ పరిధిలో ఉంటే రెండు, మూడు రోజుల్లో పరిశీలించి తెలియచేయాలని కలెక్టర్ డిఇఒను మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం తుంగభద్ర నదీతీర ప్రాంతాన్ని పరిశీలించారు. నదీ తీర ప్రాంతాల పరిశుభ్రత, సుందరీకరణపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబుకు సూచనలు ఇచ్చారు. హరహరి క్షేత్రం లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని, శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయఅధ్యక్షులు సి.చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలెక్టర్‌కు స్వాగతం పలికారు.

7వ రోజూ మున్సిపల్ ఇంజనీరింగు కార్మికుల సమ్మె

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థలో పనిచేసే ఇంజనీరు విభాగం ఔట్సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె ఏడవ రోజుకు చేరింది. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ఈ సమ్మెను కొనసాగిస్తున్నారు. ఆదివారం జరిగిన సమ్మె కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ నగరాధ్యక్షులు, వెంకటేశ్వర్లు, జ్ఞానమ్మ, షేక్షావలి స్థానిక కార్యదర్శులు , ఇంజనీరింగ్ విభాగం కార్మికులు పాల్గొన్నారు.



అమరజీవి పొట్టి శ్రీరాములు మహోన్నతుడు

ప్రజాశక్తి -ఎమ్మిగనూరు

భాషాప్రయుక్త రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహోన్నతుడని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారను. ఆయన వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఆ మహనీయుని సేవలను స్మరించుకుందామని అన్నారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆదోనిలో నివాళ్లు అర్పిస్తున్న ఆవోపా నాయకులు

ఆదోని: ఆంధ్ర రాష్ట్ర కోసం ఆమరణ నిరాహార దీక్ష కు భూని ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఆవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మున్సిపల్ రోడ్డులోని ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోపా) ఆధ్వర్యంలో నాయకులు పూలమాలతో నివాళి అర్పించారు. ఆవోపా కార్యదర్శులు రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లు , సభ్యులు రాఘవేంద్ర,, కిరణ్, టిజి. మురళి వున్నారు.

కర్నూలు కలెక్టరేట్: సమాజం కోసం పాటుపడిన మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని డిసిసి అధ్యక్షుడు పి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక డిసిసి కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు ఆయన నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు యన్‌సి బజారన్న, కె సత్యనారాయణ గుప్త, షేక్ ఖాజా హుస్సేన్, ఎస్ ప్రమీల, మహేంద్ర నాయుడు, సాంబశివుడు, లాజరస్‌లు పాల్గొన్నారు.

మద్దికేర : ఎంపీడీవో ఆఫీస్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపీపీ అనిత యాదవ్ నివాళులర్పించారు. ఎంపీడీవో కొండయ్య, జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, కృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ: పత్తికొండ పోలీస్ స్టేషన్‌లో



శ్రీరాములుకు నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పత్తికొండ డిఎస్‌పి వెంకట రామయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐ జయన్న, ఎస్ఐ గోపాల్, మైత్రి చారిస్ ట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: తుగ్గలి ఎంపిడిఒ ఆఫీస్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఎంపిపి ఎర్రనాగప్ప తదితరులు నివాళ్లు అర్పించారు.



కర్నూలు డిడిసిసి కార్యాలయంలో నివాళ్లు

భూమి పూజకే పరిమితం

- తెర్నేకల్ ప్రభుత్వాస్పత్రి నిర్మాణ తీరు...
- ప్రభుత్వ భూమిని చూపించని రెవెన్యూ అధికారులు
- ముందుకు సాగని పనులు

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ప్రభుత్వాస్పత్రి నిర్మాణం ముందుకు సాగడం లేదు. ఆస్పత్రి నిర్మాణం భూమి పూజకే పరిమితమైంది. నిర్మించడానికి కాంట్రాక్టర్ ముందుకు వచ్చినప్పటికీ ప్రభుత్వాస్పత్రికి కేటాయించిన స్థలాన్ని మార్చాలని గ్రామంలోని ఎన్‌డిఎ కూటమి నాయకులు అడ్డుకోవడంతో నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదన్న విమర్శలు ఉన్నాయి.

గత వైసిపి ప్రభుత్వంలో 2022వ సంవత్సరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి రూ.1.56 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. 2023వ సంవత్సరంలో నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. సంబంధిత కాంట్రాక్టర్‌తో 2024వ సంవత్సరం మార్చిలో ఎంపిపిప భర్త లుముంబ, సర్పంచి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అక్కడ కేటా యించిన స్థలాన్ని మార్చాలని ఎన్‌డిఎ కూటమి నాయకులు అడ్డుకోవడంతో నిర్మాణ పనులు ప్రారంభం కాక ఎక్కడికక్కడే నిలిచిపోయినట్లు సమాచారం. పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి సైతం మండల రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ స్థలం చూపిస్తామని చెప్పి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు భూమిని చూపించలేదు. దేవనకొండకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న తెర్నేకల్ గ్రామస్తులు అనారోగ్యాలకు గురైనప్పుడు దేవనకొండకు రావాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. వైద్య సేవల కోసం ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాస్పత్రి నిర్మాణం జరిగితే అన్ని రకాలుగా బాగుంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వాస్పత్రి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.



భూమిపూజ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు(ఫైల్)



ప్రభుత్వ ఆస్పత్రికి కేటాయించిన స్థలం

నిర్మాణ పనులకు అధికారులు చర్యలు తీసుకోవాలి
- సర్పంచి అరుణ్ కుమార్



ప్రభుత్వాస్పత్రి నిర్మాణ పనులు జరిగేలా కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలి. ప్రభుత్వ స్థలాన్ని మార్చాలని కొందరు గ్రామస్తులు అడ్డు చెప్పడంతో మరో స్థలాన్ని చూపిస్తామని రెవెన్యూ అధికారులు చెప్పారు. స్థలాన్ని చూపించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

కూటమి నాయకులు అడ్డుకోవడం తగదు
- వైసిపి సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి

గ్రామ కంటానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి నిర్మాణానికి కేటాయించారు. ఆ స్థలాన్ని మార్చాలని ఎన్‌డిఎ కూటమికి చెందిన జనసేన నాయకులు అడ్డుకోవడం తగదు. గ్రామానికి మంచి జరిగే పనులను ప్రోత్సహించేలా ఉండాలి. ప్రభుత్వాస్పత్రి నిర్మాణం జరిగితే తెర్నేకల్ గ్రామానికి సమీపంలో ఉన్న గ్రామస్తులందరికీ మెరుగైన వైద్య సేవలు అందుతాయి.



ఎంఇఒ-2 మధు సూదన్‌ను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి : ఎమ్మిగనూరు

మండలంలోని పార్లపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కీర్తనపై దాడి చేసిన ఎంఈఓ-2 మధుసూదన్‌ను తక్షణమే విదుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎమ్మిగనూరులోని కెవిపిఎస్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన విద్యాశాఖ అధికారులే నేడు వారి పట్ల దురుసుగా ప్రవర్తించడం దారుణం అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ స్పందించి తక్షణమే మధుసూదన్ రావును విధులను తొలగించాలని, లేనిపక్షంలో బాధిత విద్యార్థిని కలుపుకొని డిఈఓ ఆఫీస్ ముట్టడికి చేపడతామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ కుమార్

గుడిసె ఆది కృష్ణమ్మకు నామినేటెడ్ ఇవ్వాలి

ప్రజాశక్తి - ఆదోని

రెండు దశాబ్దాలుగా కార్యకర్తలకు అండగా ఉంటూ నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి కృషి చేసిన మాజీ ఇన్చార్జి గుడిసె ఆది కృష్ణమ్మకు నామినేటెడ్, ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె స్వగృహంలో పెద్ద తుంబలం గ్రామానికి చెందిన పలువురు ఆమెకు సంఘీభావం తెలిపి పూలమాల, శాలువాతో సన్మానం చేశారు. గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న తమలాంటి వారిని అధిష్టానం గుర్తుపెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్ద తుంబలం నాయకులు చేరువకట్టు హనుమంతు, బషీ లింగమ్మ, లీలావతి, ఉరుకుందమ్మ, అప్ప ఈరన్న, అప్ప నరసయ్య, పుగ్గా కాశీమయ్యలు మాట్లాడుతూ గుడిసె ఆది కృష్ణమ్మ వెంట నడిచి టీడీపీ బలోపేతానికి సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నరసప్ప దాసప్ప బసవరాజు పాల్గొన్నారు.



గుడిసె ఆదికృష్ణమ్మను సన్మానిస్తున్న పెద్దతుంబలం నాయకులు

మునిస్వామి మృతి జనసేన పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-ఆస్పరి

మండల పరిధిలోని తంగరడోణ గ్రామానికి చెందిన జనసైనికుడు మునిస్వామి (25)మృతి పార్టీకి తీరని లోటు అని ఆలూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప అన్నారు. వెంకప్ప ఆదేశాల మేరకు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్, జనసేన మండల కన్వీనర్ అరవింద్‌లు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ మునిస్వామి బతుకు తెరువు కోసం పాణ్యం మండలంలో సెంట్రీగ్ కూలీ పనులకు వెళ్ళాడు. శుక్రవారం పని లేకపోవడంతో తోటి కూలీలతో కలిసి గాలేరు నగిరి కాలువలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడన్నారు. ఎంత వెతికినా దొరకలేదని, శనివారం సాయంత్రం శవమై తేలడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారన్నారు. హుస్సేనమ్మ, నాగేంద్రప్ప దంపతులకు నలుగురు కుమారులుకగా చిన్న కుమారుడైన మునిస్వామి తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు ఆలుముకున్నాయి. తెర్నేకల్ వెంకప్ప రూ.10,000 జనసేన మండల నాయకులు రూ.20 వేలు మృతుడు కుటంబానికి ఆర్థికసహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. జనసేన నాయకులు శివ, హనుమేష్, అంజి, కుమార్, ప్రసాద్, హేమంత్, శ్రీను, మహేష్, సోమశేఖర్, వీరేంద్ర, మహాదేవ్ పాల్గొన్నారు.





గుండెపోటుతో సర్పంచి మృతి

ప్రజాశక్తి- కౌతాళం

కౌతాళం మండలం బదినేహల్ గ్రామ సర్పంచి నరసప్ప(53) గుండెపోటుతో మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరా ప్రకారం. గత సంవత్సరం ఉప ఎన్నికలలో వైసిపి పార్టీ నుండి పోటీ చేసి గ్రామ సర్పంచి గా గెలుపొందారు. వైసిపి నాయకులు రవిగౌడ్, కో ఆప్షన్ నెంబర్ మాబుసాబ్ మృతదేహానికి పూలమాలలో శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE VIIth ADDL. DISTRICT JUDGE : CUM : MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL :: KURNOOL
M.V.O.P.NO.183/2024

1. P. Venkatesh
2. P.Padmavathi. ...Petitioners.

VERSUS

1. K. Hussain
2. The United India Insurance Co., Ltd, rep. by its Manager, Kurnool.
3. C. Ananda Kumar. ...Respondents.

NOTICE TO RESPONDENT NO.1

K. Hussain, S/o K. Mathboob Miya, Major, Owner of the Vehicle, R/o.H.No.13/146, Pedda Kamela, Yemmiganur town and Mandal, Kurnool District-518360. Cell:9989782024

Where as the petitioner has filed said case against you for compensation under M.V. Act. If you have any objections for the same may appear either in person or through advocate on 31-12-2024 at 10-30 A.M. before the said court, failing which the matter will be decided in your absence.

Sri.M.L.Srinivasar Reddy,
Advocate,
CellNo. 9440290266
KurnoolDist. A.P.
Advocate for petitioner.

IN THE COURT OF THE HON'BLE VIIth ADDL. DISTRICT JUDGE : CUM : MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL :: KURNOOL
M.V.O.P.NO.182/2024

1. K. Suresh
2. K. Kavitha. ...Petitioners.

VERSUS

1.K. Hussain
2. Cholamadalam MS General Insurance Co. Ltd. Rep.by its Manager, Kurnool.
3. C. Ananda Kumar. ...Respondents.

NOTICE TO RESPONDENT NO.1

K. Hussain, S/o K. Mathboob Miya, Major, Owner of the Vehicle, R/o.H.No.13/146, Pedda Kamela, Yemmiganur town and Mandal, Kurnool District-518360. Cell:9989782024

Where as the petitioner has filed said case against you for compensation under M.V. Act. If you have any objections for the same may appear either in person or through advocate on 31-12-2024 at 10-30 A.M. before the said court, failing which the matter will be decided in your absence.

Sri.M.L.Srinivasar Reddy,
Advocate,
CellNo. 9440290266
KurnoolDist. A.P.
Advocate for petitioner.

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE KURNOOL
I.A.NO 24 /2021 IN I.P NO. 108/2014

Smt C.Vasundhara. ...Pettitoner
Vs
S.Chandraiah and others. ...Respondents

Notice R1, R5 and R6
(Under Order XXII Rule4 section 151 of C.P.C R/W rule 28 of civil rules of practice)

R1: S.Chandraiah son of late S.Ramana, Hindu, aged 63 years retired judicial employee house number 47/34 budhwar peta ,Kurnool.

R5: Mallepogu Kiran son of M. Nagaraju Hindu aged about 34 years D.no.47-113, Budhwarpeta, Kurnool.

R6: Mallepogu Kiran son of M. Nagaraju Hindu aged about 38 years D.no.47-113, Budhwarpeta, Kurnool.

పై అర్జీని అర్జీదారులు R1, R5 & R6 లను వారసులుగా I.P No.108/2014 నందు తమరిని వారసులుగా చేర్చుటకు కోరి పై అర్జీ దాఖలు చేసి ఉన్నది ఇందు విషయం పైన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నా ఎడల 31-12-2024 న ఉదయం పదిన్నర గంటలకు స్వయంగా గాని వకీల గారి ద్వారా హాజరై తెలుపుకొనవలెను

వాయిదా: 31-12-24
ఉదయం:10:30 గంటలకు

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

యం.డి.వి.జోగయ్య శర్మ,
అర్జీదారు రాలు పరం అడ్వకేట్,
కర్నూల్

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) :: ఆదోని
I.P. No.19/2024

Between:
కురువ పంపాపతి S/o గాదిలింగప్ప
R/O బన్ని మహాంకాళమ్మ గుడి దగ్గర,
హొళగుంద గ్రామం & మండలం,
ఆలూరు తాలూకా, కర్నూలు జిల్లా. ...పిటీషనర్

V/s.

1. వీరలింగేశ్వర ట్రేడర్స్, Proprietor బసవ S/o భీమన్న, వ్యాపారి, R/o ఎరకల కట్ట, సినిమా థియేటర్ దగ్గర, హొళగుంద గ్రామం & మండలం, కర్నూలు జిల్లా.
2. బీరప్ప, S/o సిద్దప్ప, R/O ఎరకల కట్ట,హొళగుంద
3. చాకలి సిద్దయ్య, S/o Not Known, R/O సినిమా థియేటర్ దగ్గర, హొళగుంద
4. సిద్ధలింగ S/o షణ్ముఖ, R/o ఎరకల కట్ట, హొళగుంద.
5. గోపాల్ S/o S/o Not Known, C/o వీరలింగేశ్వర ట్రేడర్స్, హొళగుంద,
6. అడ్లి హనుమప్ప S/o Not Known, R/O హొళగుంద.
7. కురువ రమేష్ S/o సిద్దప్ప, R/o సినిమా థియోటర్ దగ్గర, హొళగుంద,
8. ఉల్లుదు గాదెమ్మ W/o Not known, C/o రాజశేఖర్, ఉద్దురు గ్రామం, సిరుగుప్ప తాలూకా, బళ్లారి జిల్లా, కర్నాటక.
9. హొంగహల్లి రమేష్, S/o మల్లికార్జున, R/o సినిమా థియోటర్ దగ్గర, హొళగుంద.
10. ముదియ S/o సిద్దప్ప R/o సులువాయి రోడ్, హొళగుంద,
11. వడ్డే నాగేంద్ర S/o సంజప్ప, R/O ఎర్రలకట్ట, హొళగుంద,
12. కోగలతోట నాగరాజు S/o గౌరన్న, R/o బాలాపసీద్, హొళగుంద,
13. నాగేశప్ప S/O ముదుకప్ప R/O తేరుబజార్ ఎరకెర, హొళగుంద,
14. కలింగ S/o పెద్దయ్య, R/O బన్ని మహాంకాళమ్మ గుడి దగ్గర, హొళగుంద ...రెస్పాండెంట్స్

జనరల్ నోటీస్ టు పబ్లిక్

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా పైన తెలిపిన పిటీషనర్ అయిన కురువ పంపాపతి గారు గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్, ఆదోనిలో పైన కనపరచిన రెస్పాండెంట్స్లో దివాలా దావా దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా ఇందుపైకి ఆక్షేపణలుగాని మరియు అభ్యంతరములుగాని వున్న యెడల తేదిః 31-12-2024 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ముందు స్వయంగా గాని వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపవచ్చును, ఎవ్వరూ హాజరు కాని యెడల పై కోర్టు వారు కేసును పిటిషనర్ / దివాలాదారుని పరముగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 31-12-2024

శ్రీ కె.వి.బద్రీనాథ్, M.A., LLB.,
శ్రీ కె.అజయ్ కుమార్, B.Tech., LLB.,
పిటీషనరు తరపు అడ్వొకేట్స్,
ఆదోని - 518301.
మొబైల్ నెం. 9491169860

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1175/2023

పత్తి పెద్ద చెన్నమ్మ. ...వాది
-వర్సెస్-
ఎ.పెద్ద నాగరాజు వగైరా. ...ప్రతివాదులు

5,6,7, ప్రతివాదులకు దావా సమన్లు

(5). యస్.మురళీధర్ రెడ్డి తండ్రి యస్.గంగాధర్‌రెడ్డి, ప్రవేటు ఉద్యోగి, ప్రస్తుత నివాసం, ప్లాటు నెం.15, ఇంటి.నెం.49-50ఎ-86, శ్రీరామ్‌నగర్,కర్నూలు.
(6). కన్న సుహసిని తండ్రి కన్న వెంకటేశ్వర్లు, ఇంటి.నెం.79-74ఎ, క్రిష్ణనగర్, కర్నూలు.
(7). శ్రీనివాస ఇన్‌ఫ్రాటెక్స్ర్ డెవలపర్ రెప్రజెంటెడ్ బై ఇట్స్ మ్యానెజింగ్ పార్టనర్ య,శ్రీనివాసులు, తండ్రి లేటు నాగప్ప, ఇంటి.నెం.50-770ఎ-118-ఎ, రెండవ అంతస్తు, గాయత్రి ఎస్టేట్, కర్నూలు.

పైనెంబరు దావాలో వాది, ప్రతివాదులు అయిన మీ మీద రిజిష్టరు విక్రయదస్తావేజు పొలం తేది.30-5-74 చెల్లుబాటు కాదని కోరుతూ దావా దాఖలు చేసినారు. ఇందులో 5,6,7 ప్రతివాదులైన మీకు కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపినను మీకు చేరనందున కోర్టువారు ఈ పత్రిక ద్వారా సమన్లు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున 5,6,7 ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 19-12-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారికోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 19-12-2024

కె. లోకేశ్వరరెడ్డి,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.



ఐదు ఇసుక ట్రాక్టర్ల సీజ్

ప్రజాశక్తి కథనానికి స్పందించిన అధికారులు

ప్రజాశక్తి-నందవరం

ప్రజాశక్తి ప్రచురించిన "తుంగను తవ్వేస్తున్నారు" అన్న కథనానికి నందవరం తహశీల్దార్ శ్రీనివాసులు స్పందించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను కనకవీడు, నందవరం రహదారిలో ఆదివారం రెవిన్యూ సిబ్బంది కాపుకాసి పట్టుకున్నారు. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీని నిర్వహించినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్ల ఓనర్లపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భద్రత కోసం ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈ తనిఖీలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ జర్నియ, డిప్యూటీ తహశీల్దార్ మహేష్, శశిశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రాలయంలో భక్తుల సందడి

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శించు కునేందుకు వచ్చిన భక్తులతో సందడిగా మారింది. ఆదివారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలో ఉన్న వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రునిబృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణపల్లకిలో ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ సహాయక పిఆర్‌లో హొన్నాళ్ళి వ్యాసరాజాచార్ ఆధ్వర్యంలో శ్రీ మఠం ప్రాకారంలో పల్లకోత్సవం ఘనంగా నిర్వహించారు.



భారీగా తరలివచ్చిన యాత్రికులు, భక్తులు

భక్తులకు పరిమళ ప్రసాదం కొరత

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో భక్తులకు ప్రసాదం కొరత ఏర్పడింది. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో స్వామి వారిని దర్శించు కునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దర్శన అనంతరం స్వామి వారి పవిత్ర ప్రసాదంగా భావించే పరిమళ ప్రసాదం కొనుగోలు చేసేందుకు బారులు తీరారు. ప్రతి ఒక్కరికీ మూడు ప్యాకెట్లను మాత్రమే విక్రయించడంతో భక్తులు అసహనం వ్యక్తంచేశారు. విక్రయ శాలలో విక్రయ దారులు మొహమాటం లేకుండా మూడు మాత్రమే ఇస్తామని అందరికీ కొరత రాకుండా చూడాలని సూచించారు. ఏమి చేయలేమని మీ ఇష్టం వచ్చిన వారికి ఫిర్యాదు చేసుకోవచ్చని బెదిరింపులకు పాల్పడుతున్నారని భక్తులు ఆవేధన వ్యక్తం చేశారు.

స్థానిక సంస్థల్లో కూడా జోష్ ప్రదర్శించాలి

ప్రజాశక్తి-ఆదోని

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే జోష్ ప్రదర్శించి అన్ని స్థానాలను కైవశం చేసుకోవాలని ఆదోని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనాక్షి నాయుడు సూచించారు. ఆదోని నియోజవర్గంలో నీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి తరపున గెలుపొందిన చైర్మన్లు, వైస్ చైర్మన్, టిసి సభ్యులు ఆదివారం మీనాక్షి నాయుడును కలిశారు. మీనాక్షి నాయుడు మాట్లాడారు గత సీఎం జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. సాగునీటి సంఘాలు కోఆపరేటివ్ వ్యవస్థల ఎన్నికలు నిర్వహించకుండా వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. అన్ని రంగాలకు ఎన్నికలు నిర్వహించి క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. మీనాక్షినాయుడును, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడులను శాలువా పూలమాలతో సన్మానం చేశారు. సంతే కుడ్లూర్, దానాపురం, నాగనాథనహళ్ళి, ఇస్వి, గ్రామాల్లో గెలిచిన వ్యక్తులు, గ్రామలో ఉన్న నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నాయకులు ప్రతాప్ రెడ్డి సుబ్బారెడ్డి , మగ్దుమ్‌బాష, కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.



మీనాక్షినాయుడును ఉమాపతి నాయుడును, సాగునీటి సంఘాల చైర్మన్లను సన్మానిస్తున్న టిడిపి నాయకులు



అలరించిన పౌరాణిక నాటక ప్రదర్శనలు

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

కర్నూలు టీజీవీ కళాక్షేత్రంలోని సాయంత్రం 6 గంటలకు పౌరాణిక నాటకాలు భవాని చింతామణి సీను, సత్యహరిచంద్ర వారణాసి కాటిసీను, నాటకాలు ప్రదర్శించారు. టీజీవి కళాక్షేత్రం వారి సౌజన్యంతో కళావాహిని సాహితీ సంస్థ కర్నూలు వారిచే ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనకు టీజీవి కళాక్షేత్రం పత్తి ఓబులయ్య రూ. పదివేల పారితోషికం ఇచ్చారు. కళావాహిని సాంస్కృతిక సాహితీ సంస్థ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఈ నాటకాలు ప్రదర్శించారు. భవాని చింతామణి సీనులో భవానిగా శ్రీధర్ చింతామణి చంద్రమతిగా, జి కష్ణకుమారి నెల్లూరు హరిచంద్రగా, గుర్రాల వెంకటేశ్వర్లు గుంటూరు నక్షత్రకుడు, నాగేశ్వరరావు కాల కౌశి వీరన్న, కొణిదెల వీర బహు గా ఆర్ కృష్ణ ఆహారం షిర్డీ సాయి డ్రామా డ్రెస్ కంపెనీ ఆళ్లగడ్డ మేకప్ పకీరయ్య, ఈ నాటకాలకు సంగీతం సింది ధనుంజయ, యు రామలింగయ్య, తబల మారెన్న అందించారు. ఈ నాటకాలకు ప్రేక్షకులు భారీగా తిలకించారు.

ఆదోనిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని అమరావతి నగర్ కాలనీలోని బెరాకా ప్రార్థనా మందిరంలో పాస్టర్ ఆశీర్వాదం అధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ప్రసంగించారు. మనదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, అన్నికులాలు, మతాలు సమానంగా గౌరవించబడతాయని, భగవద్గీత, ఖురాన్, బైబిల్ గ్రంథంఏదయినా, మతము ఏదయినా అందరం కలిసి మెలిసి పండుగలు జరుపుకుంటారన్నారు. సోదర భావంతో భారతీయులు ఉంటారు కాబట్టే భారతదేశ ఔన్నత్యాన్ని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పడమే కాకుండా భారతీయులు ఎక్కడికి వెళ్ళినా గౌరవించబడుతున్నారన్నారు. పాస్టర్ ప్రభాకరరావు, శాంతమ్మ,బాష,వెల్లాల మధుసూదనశర్మ, శ్రీరాములు, మధు, పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకలో మాట్లాడుతున్న లలితమ్మ

ఇమామ్ మౌజమ్‌లకు వేతనం విడుదల చేయాలి

ప్రజాశక్తి-ఆదోని: మసీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజమ్‌లకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్ నద్దెడ్ ఇస్మాయిల్ కోరారు. ఆయన మాట్లాడుతూ ఇమామ్‌లకు రూ.10 వేలు మౌజమ్‌లకు రూ.5వేల చొప్పున ప్రభుత్వం ఇవ్వాల్సిన .ఎనిమిది నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. కలెక్టర్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగులో వేతనాలను మసీదు ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.